ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబర్ 16, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# ధరణి ఇక భూమాత

కొత్త ఆర్‌వోఆర్ చట్టం ముసాయిదా సిద్ధం

గురు, శుక్రవారాల్లో అసెంబ్లీలో సవరణ బిల్లు!

నేడు క్యాబినెట్ భేటీలో ఆమోదించే అవకాశం

ధరణిలోని పలు అంశాల్లో మార్పులు చేర్పులు

భూ సమస్యలన్నింటినీ తీర్చేలా కొత్త చట్టం

ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసినా పరిష్కారం

రైతులు అప్పీలుకు వెళ్లేందుకు ట్రిబ్యునళ్లు

హైదరాబాద్, :రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురావాలని నిర్ణయించిన ఆర్‌వోఆర్ చట్టానికి రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును గురు, లేదా శుక్రవారాల్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టంలో భాగంగా ధరణి స్థానంలో 'భూమాత'ను తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు కొత్త ఆర్‌వోఆర్ చట్టం, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లుపై ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నివాసంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ధరణిలోని లోపాలను సవరిస్తూ.. కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఇప్పటికే అధికారులు కసరత్తు పూర్తిచేశారు. ముసాయిదా బిల్లును కూడా సిద్ధం చేశారు. సోమవారం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అనంతరం అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం అనంతరం కొత్త చట్టం అమల్లోకి రానుంది. కాగా, కొత్త ఆర్‌వోఆర్ చట్టంలో భాగంగా



ప్రస్తుతం ధరణిలో ఉన్న అనేక అంశాల్లో మార్పులు, చేర్పులు చేయనున్నారు. ప్రజలకు మరింత మేలు జరిగేలా దీనిని రూపొందిస్తున్నారు. రైతులకు తమ భూములకు సంబంధించి ఉన్న చాలా సమస్యలకు ప్రస్తుతం ధరణిలో పరిష్కారం లభించడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భూములకు సంబం?ధించిన అన్ని సమస్యలను పరిష్కరించేలా ఈ కొత్త చట్టాన్ని

- మిగతా 2వ పేజీలో

## వ్యవసాయ కూలీలకు ఏటా
# రూ.12 వేలు

ఆర్థిక సాయం అందజేతకు 28న శ్రీకారం

ఆరు నెలలకోసారి రూ.6 వేలు పంపిణీ

అన్నదాతల కోసం రూ.50 వేల కోట్ల ఖర్చు

బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరు

గత ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీలో

చర్చకు కేటీఆర్, హరీశ్‌లు సిద్ధమా?

నాటి అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం, :రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థికసాయం అందించబోతున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. ఆరు నెలలకు రూ.6 వేల చొప్పున ఏడాదిలో రెండు విడతలుగా ఈ మొత్తాన్ని పంపిణీ

- మిగతా 2వ పేజీలో

# జాకీర్ హుస్సేన్ కన్నుమూత


అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన తబలా విద్వాంసుడు

భారత శాస్త్రీయ సంగీతంలో తనదైన ముద్ర

ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కైవసం

న్యూఢిల్లీ: ప్రపంచ ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73)కన్నుమూశారు. హృద్రోగ సంబంధ సమస్యలతో రెండు వారాలుగా ఆయన అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చేర్చగా మరణించారని ఆయన స్నేహితుడు, ఫ్లూటిస్ట్ రాకేశ్ చౌరాసియా తెలిపారు. మరణించే సమయంలో హుస్సేన్ పెద్ద కుమారుడు, తబలా కళాకారుడు అల్లా రఖా తండ్రి వద్దే ఉన్నారు.

- మిగతా 2వ పేజీలో





# వెంటిలేటర్‌పైనే శ్రీతేజ

- జ్వరంతో ఇబ్బంది.. మెదడు, నాడీ సంబంధిత సమస్యలు
- హెల్త్‌బులిటెన్ విడుదల చేసిన కిమ్స్ కడిల్స్ వైద్యులు
- 15 రోజులు గడిస్తే తప్ప ఏమీ చెప్పలేమంటున్నారు
- బాలుడి కుటుంబానికి అర్జున్ రూ.కోటి ఇవ్వాలి: మంద కృష్ణ
- అర్జున్‌ను పరామర్శిస్తారు గానీ శ్రీతేజను చూడరా?
- సినీ ప్రముఖుల తీరుపై బండ్రు శోభారాణి విమర్శ

హైదరాబాద్, : ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజకు ఇంకా వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సికింద్రాబాద్‌లోని కిమ్స్ కడిల్స్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. శ్రీతేజకు అందిస్తున్న చికిత్స, అతడి ఆరోగ్యస్థితిపై ఆదివారం సాయంత్రం ఆస్పత్రి హెల్త్‌బులిటెన్ విడుదల చేసింది. ఆస్పత్రిలో బాబుకు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)లో చికిత్స కొనసాగుతోందని వైద్యులు చేతన్ ఆర్.ముందాడ, విష్ణు తేజ్ తెలిపారు. శ్రీతేజ వైటల్ పారామీటర్స్ స్థిరంగా

# మెగా బ్రదర్స్ ఇంటికి అల్లు అర్జున్

మెగా బ్రదర్స్ ఇంటికి అల్లు అర్జున్

అల్లుడూ ఎలా ఉన్నావ్ అని అడిగిన చిరు

సతీసమేతంగా చిరంజీవి వద్దకు అర్జున్

అనంతరం నాగబాబు నివాసానికి కూడా..

హైదరాబాద్, : పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో శనివారం జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్.. తన మామ, ప్రముఖ సినీనటుడు చిరంజీవిని ఆదివారం కలిశారు. భార్య స్నేహారెడ్డి, పిల్లలు అయాన్, అర్హతో కలిసి ఆదివారం మధ్యాహ్నం చిరంజీవి నివాసానికి వెళ్లారు. మరో కారులో అల్లు అరవింద్ వారిని అనుసరించారు. కాగా, చాలాకాలం తర్వాత తమ ఇంటికి వచ్చిన అల్లు అర్జున్‌ను చిరంజీవి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. 'అల్లుడూ ఎలా ఉన్నావ్' అని అడుగుతూ అల్లు అర్జున్‌ను చిరంజీవి ఈ సందర్భంగా ఆలింగనం చే సుకున్నారు. అనంతరం అర్జున్ దంపతులు చిరంజీవి పాదాలకు నమస్కరించారు. అనంతరం ఇరు కుటుంబాలు కలిసి భోజనం చేశాయి. కాగా, ఆపత్కాలంలో తనకు,





# ఢిల్లీపై సంఘ్ గురి

క్షేత్ర స్థాయిలో 50 వేల భేటీలు

'ఆప్' అవినీతిపై నేరుగా ప్రజల్లోకి

ఢిల్లీ బీజేపీ శ్రేణుల్లో నూతనోత్తేజం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: మహారాష్ట్రలో బీజేపీ-శిండే శివసేన-అజిత్‌పవార్ ఎన్‌సీపీతో కూడిన మహాయుతి కూటమి ఘనవిజయంలో కీలక భూమిక పోషించిన ఆర్‌ఎస్ఎస్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించింది. బీజేపీ శ్రేణులను ఉత్తేజపరిచేందుకు క్షేత్ర స్థాయిలో కనీసం 50 వేల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. గత నెల 23న మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు విడుదల కాగానే సంఘ్ శ్రేణులు ఢిల్లీలో దిగిపోయాయి. 70 స్థానాల అసెంబ్లీలో మొత్తం 13 వేల వరకు ఎన్నికల బూత్‌లు ఉన్నాయి. ప్రతి బూత్ స్థాయిలో ఆరెస్సెస్ శ్రేణులు చిన్న చిన్న గల్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాయి. పాలక ఆమ్ అద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలు, నీరు, కరెంటు సమస్యలు, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఆప్ హయాంలో రేషన్

# వచ్చే నెలలో రైతులందరికీ రైతు భరోసా

**పంటల ఎగుమతి స్థాయికి రైతులు ఎదగాలి**

**అన్ని రకాల పనిముట్ల రాయితీపై ఇస్తాం**

**మహిళా రైతులకు 80 శాతం రాయితీపై డ్రోన్‌లు**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

పరిగి, : వచ్చే నెలలో రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని, గతంలో మాదిరిగా రైతులకు అన్ని రకాల పనిముట్లు రాయితీపై అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. తెలంగాణలోని పంటల సాగు దేశంలోనే రికార్డని, ఇక్కడ పండించిన పంటలను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి, కులకచర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి సీతక్క, చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో వ్యవసాయ రంగానికి రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వ్యవసాయ రంగంలో ఉన్న సంతృప్తి ఏ రంగంలో లేదన్నారు. చదువుకున్న వారు పంటలు సాగు చేస్తే ఉద్యోగాల కంటే ఎక్కువగా సంపాదిస్తారని తెలిపారు. పంటల సాగులో రసాయనాలు లేకుండా సాగు చేస్తే ప్రపంచ దేశాలే మనవైపు చూస్తాయన్నారు. మహిళా సంఘాల్లోని మహిళా రైతు సభ్యులకు 80 శాతం రాయితీపై డ్రోన్‌ల పంపిణీ చేస్తామని తెలిపారు. పంటలకు మద్దతు ధర కల్పించేందుకు రూ.10 వేల కోట్లు కేటాయించామన్నారు. దేశంలోనే రుణమాఫీలో తెలంగాణ రికార్డని, ఇప్పటి వరకు రూ.21 వేలకోట్లు రుణమాఫీ చేశామన్నారు. అలాగే మిగిలిన రైతులకు కూడా త్వరలో పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రైతులే శాస్త్రవేత్తలుగా మారాలని సూచించారు. రైతులు పంటల మార్పిడి దిశగా పయనించాలని సూచించారు.

# జాకీర్ హుస్సేన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

హుస్సేన్ మృతికి పలువురు సంగీతకారులు, నటులు, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. 1951లో ముంబైలో జన్మించిన జాకీర్ తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్ కూడా ప్రముఖ తబలా సంగీతకారుడే. భారత శాస్త్రీయ సంగీతంలో జాకీర్ తనదైన ముద్ర వేశారు. తండ్రి వద్దనే సంగీతాన్ని అభ్యసించి ఏడేండ్ల వయసులోనే ఆయన కచేరీలలో తబలా వాయించే వారు. ముంబైలో గ్రాడ్యుయేషన్, జాకీర్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టోరల్ డిగ్రీని పూర్తి చేశారు. ఆరు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో హుస్సేన్ ప్రతిష్టాత్మకమైన ఐదు గ్రామీ అవార్డులు గెల్చుకున్నారు. పలు భారత, అంతర్జాతీయ కళాకారులతో ఆయన ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు పొందారు. 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కు ఆహ్వానం పొందిన తొలి భారతీయ సంగీతకారుడు హుస్సేనే. ఆయన సేవలకు భారత ప్రభుత్వం1988లో పద్మశ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించింది. 1999లో అమెరికా ఆయనకు నేషనల్ హెరిటేజ్ ఫెలోషిప్ ప్రదానం చేసినప్పుడు భారత శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ రాయబారిగా గుర్తింపు పొందారు. అతను 1973లో ఇంగ్లిష్ గిటారిస్ట్ జాన్ మెక్‌లాగ్లిన్, వయోలిన్ వాద్యకారుడు ఎల్ శంకర్, పెర్కెషన్ వాద్యకారుడు టీహెచ్ విక్కు వినాయక్‌రామ్‌తో కలిసి చేసిన సంగీత ప్రాజెక్టు సంగీత ప్రియులను కొత్త లోకంలోకి తీసుకువెళ్లింది. జాకీర్ హుస్సేన్ నటుడు కూడా. ఆయన శశికపూర్‌తో ఒక హాలీవుడ్‌తో పాటు పలు బాలీవుడ్ చిత్రాలలో నటించారు.



# ధరణి స్థానంలో ‘భూమాత’

మొదటిపేజీ తరువాయి)

తీసుకువస్తున్నారు. ప్రస్తుతం ధరణిలో 33 మాడ్యూల్స్ ఉన్నాయి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే.. దరఖాస్తు సమయంలో సమస్య ఒకటై ఉండి, మాడ్యూల్‌లో మరో దానిని ఎంపిక చేస్తే.. ఆ దరఖాస్తునే తిరస్కరిస్తున్నారు. దీంతో కొత్త చట్టంలో ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసినా సమస్యను పరిష్కరించడానికి వీలుగా చర్యలు తీసుకుంటున్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారిదే బాధ్యతగా నిర్ణయించబోతున్నారు. భూ సమస్యల పరిష్కారానికి సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ధరణిలో సమస్య పరిష్కారం కాకపోతే.. సదరు రైతు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి రైతులు కోర్టులకు వెళ్లాల్సి ఉంది. అయితే.. కోర్టుకు వెళితే సమస్య పరిష్కారం కావడానికి అనేక ఏళ్లు పడుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త చట్టంలో భాగంగా భూమాతలో పరిష్కారం కాని సమస్యపై అప్పీలుకు వెళ్లడానికి వీలుగా ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అధికారుల స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే.. ఈ ట్రైబ్యునళ్లను ఆశ్రయించడానికి అవకాశం ఉంటుంది. ఇక ఎటువంటి డాక్యుమెంట్లు లేని గ్రామకంఠం వంటి భూములకు విలువ తెచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇలాంటి భూములను రిజిస్ట్రేషన్ చేసేలా, వాటికి బ్యాంకు రుణాల ఇచ్చేలా కొత్త చట్టంలో రూపకల్పన చేస్తున్నారు. దీంతోపాటు సాదా బైనామా భూములకు కూడా పరిష్కారం చూపే విధంగా కొత్త చట్టంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. వీఆర్‌వో వ్యవస్థను కూడా అమలు పరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వారిని ఎలా ఉపయోగించుకోవాలనేఅంశంపై మంత్రివర్గంలో చర్చించిన తర్వాత విధి విధానాలు రూపొందించే అవకాశం ఉంది.

**నేడు మంత్రివర్గ సమావేశం**

రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. మధ్యాహ్నం 2గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే ఆర్‌వోఆర్ చట్ట సవరణ బిల్లును క్యాబినెట్ ఆమోదించే అవకాశం ఉంది. అలాగే.. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును, యూనివర్సిటీల బిల్లును కూడా ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వీటితోపాటు వీఆర్‌వోల వ్యవస్థ, జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ విచారణ అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

# వెంటిలేటర్‌పైనే శ్రీతేజ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని, ట్యూబ్ ద్వారా ఇచ్చే ఆహారం బాగానే తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. బాలుడికి జ్వరం వస్తోందని.. మెదడు, నాడి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని వివరించారు. నాడీ సంబంధిత ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు వైద్యులు వివరించారు. కాగా శ్రీతేజను పరామర్శించేందుకు ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆస్పత్రికి వచ్చారు. శ్రీతేజ ఆరోగ్యస్థితి గురించి వైద్యులను, బాలుడి తండ్రి భాస్కర్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీతేజ కుటుంబానికి అల్లు అర్జున్ రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీతేజను సినీ పరిశ్రమ, మా అసోసియేషన్ సభ్యులు కూడా ఆదుకోవాలని కోరారు. మరో 15 రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉంటే తప్ప శ్రీతేజ ఆరోగ్య పరిస్థితిపై ఏమీ చెప్పలేమని వైద్యులు అంటున్నారని వెల్లడించారు. థియేటర్‌కు అల్లు అర్జున్ రాక విషయమ్మీద ముందుగానే పోలీసులకు సమాచారం ఉన్నప్పుడు తగిన బందోబస్తు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని, అక్కడ భద్రతా వైఫల్యంపై పోలీస్ కమిషనర్, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీతేజను పరామర్శించడానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆస్పత్రికి వచ్చారు. శ్రీతేజ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నారని, బాలుడి ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఆమె చెప్పారు. అభిమానం హద్దులు దాటితే ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉంటుందని, రద్దీ ప్రాంతాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. శ్రీతేజ వైద్యానికి అయ్యే ఖర్చును తామే భరిస్తామని అల్లు అర్జున్ చెప్పినప్పటికీ ప్రభుత్వం కూడా వారి కుటుంబానికి, బాలుడి వైద్య చికిత్సల ఖర్చు విషయంలో సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. శ్రీతేజ ఆరోగ్య స్థితి తెలుసుకునేందుకు తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి ఆస్పత్రికి వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బాలుడిని పరామర్శించామని ఆమె చెప్పారు. మరో రెండు వారాలు గడిస్తే కానీ బాలుడి ఆరోగ్య స్థితిపై స్పష్టమైన అవగాహన రాదని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్‌ను ఆయన ఇంటికి వెళ్లి సినీ ప్రముఖులు పరామర్శించడం విడ్డూరంగా ఉందని, అల్లు అర్జున్‌ను పరామర్శించేందుకు వెళ్తున్న సినీ ప్రముఖులు నిరుపేద వర్గానికి చెందిన బాలుడిని పరామర్శించేందుకు ఎందుకు రావడం లేదని ఆమె ప్రశ్నించారు. సినిమా వాళ్లు వ్యాపారాలు చేసుకుంటూ అభిమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. బెనిఫిట్ షోల పేరుతో సినీ ప్రముఖులు లాభం పొందడం తప్ప దేశానికి ఒరిగేదేమీ లేదన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున న్యాయం చేస్తామన్నారు.

# కేఆర్ నారాయణన్ కూడా కులవివక్ష బాధితుడే!

అనంతపురం : మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ కూడా కులవివక్ష బాధితుడేనని సామాజిక విశ్లేషకుడు, ఆయన వద్ద ఓఎస్డీగా పనిచేసిన ఎస్ఎన్ సాహు పేర్కొన్నారు. అనంతపురంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగురాష్ట్రాల మానవ హక్కుల వేదిక 10వ మహాసభలు ఆదివారం ముగిశాయి. ఈ మహాసభల్లో ఎస్ఎన్ సాహు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష తీవ్రస్థాయిలో ఉందన్నారు. ప్రభుత్వంలో పైస్థాయిలో ఉన్నవారిలోనూ కులవివక్ష బాధితులున్నారని, మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ కూడా ఇటువంటి వివక్ష బాధితుడేనని చెప్పారు. కుల వ్యవస్థ అనేది ఒక వ్యాధి అనీ, ఇది ఏ స్థాయిలో ఉందో తెలుసుకోడానికి కులగణన అవసరమని పేర్కొన్నారు. ‘ప్రతి ప్రభుత్వం పశుగణన చేస్తోంది. అలాంటపుడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కులగణన చేపట్టలేరా? ఈ మాత్రం అడిగే హక్కు కూడా లేదా?’ అని ప్రశ్నించారు. అనంతరం మానవహక్కుల వేదిక ప్రచురణలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవహక్కుల వేదిక ఏపీ అధ్యక్షుడు జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శి రాజేశ్, తెలంగాణ అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా బ్రదర్స్ ఇంటికి అల్లు అర్జున్

(మొదటి పేజీ తరువాయి)

తన కుటుంబానికి అండగా నిలిచినందుకు చిరంజీవికి అల్లు అర్జున్ కృతజ్ఞతలు చెప్పారు. గత మూడు రోజులుగా జరిగిన పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్టు తెలిసింది. ఈ సందర్భంగా అర్జున్‌కు చిరంజీవి పలు సూచనలు చేశారని సమాచారం. కాగా, అల్లు అర్జున్‌ను జైలు నుంచి విడుదల చేయించేందుకు చిరంజీవి అటు న్యాయపరంగా, ఇటు రాజకీయంగా తన పలుకుబడి వాడారనే ప్రచారం, మెగా కుటుంబానికి అల్లు అర్జున్‌కు దూరం పెరిగిందనే వార్తల నేపథ్యంలో ఈ కలయిక ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, చిరంజీవితో భేటి అనంతరం ఆయన సోదరుడు నాగబాబు నివాసానికి కూడా అల్లు అర్జున్ దంపతులు వెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను స్వయంగా కలవకపోవడంపై అల్లు అర్జున్ స్పందించారు. కేసు విచారణ దశలో ఉన్న నేపథ్యంలో న్యాయ నిపుణులు చేసిన సూచనల వల్లే శ్రీతేజ్ వద్దకు వెళ్లడం లేదని సోషల్ మీడియా ద్వారా ఆదివారం ప్రకటించారు. శ్రీతేజ్‌ను కలవలేకపోతున్నందుకు విచారం వ్యక్తం చేశారు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. త్వరలోనే వారి కుటుంబాన్ని కలిసి, ఇచ్చిన మాట ప్రకారం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని అల్లు అర్జున్ వెల్లడించారు.

# వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అప్పులపై బీఆర్ఎస్ నేతలు ప్రజలను పక్కదారి పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని, దీనివల్ల ప్రభుత్వంపై రూ.541 కోట్ల భారం పడిందని అన్నారు. అయినా ప్రభుత్వ హాస్టళ్లు బాగా లేవంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా యూనివర్సిటీ చేస్తున్న విషప్రచారాలను రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు.

**అప్పులు తీర్చడానికి ఇబ్బందిపడుతున్నాం..**

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.72,658 కోట్ల అప్పులు ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఆ అప్పు రూ.7లక్షల 11వేల 911 కోట్లకు పెరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ అప్పులు తీర్చడానికి, వడ్డీలు కట్టడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. ఇప్పటివరకు రూ.66,282 కోట్ల అసలు, వడ్డీలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. దీనిపై చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఫీజు రీయింబర్స్‌మెంట్, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.40,154 కోట్లు చెల్లించకుండా బకాయిలు పెట్టారని వెల్లడించారు. వీటిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లించిందని తెలిపారు. ఈ విషయాలపై కేసీఆర్, కేటీఆర్‌లకు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలన్నారు. 2014లో అప్పటి ప్రభుత్వం అప్పులు, వడ్డీలకు కేవలం రూ.6,400 కోట్లు మాత్రమే చెల్లించే పరిస్థితి ఉండగా, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.66,782 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి రాష్ట్రం దిగజారిందని విమర్శించారు. ఇందుకు బీఆర్ఎస్ పాలనే కారణమని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసం, అప్పులపైనా అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తామని తెలిపారు.

**రైతుల కోసం 50,953 కోట్లు ఖర్చు చేశాం**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని భట్టివిక్రమార్క చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రుణమాఫీతోపాటు రైతుభరోసాకు రూ.7,625 కోట్లు, రైతుబీమాకు రూ.1,514 కోట్లు, ఆయిల్‌పామ్ సాగుకు రూ.40 కోట్లు, డ్రిప్ ఇరిగేషన్ కోసం రూ.55 కోట్లు, విత్తనాల కోసం రూ.36 కోట్లు, పంపుసెట్లు, విద్యుత్తు బిల్లుల చెల్లింపునకు రూ.11,270 కోట్లు, ఇరిగేషన్ పనులకు రూ.9,795 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. మొత్తంగా ఈ ఏడాది రైతుల కోసం రూ.50,953 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇవే కాకుండా వర్షాలు, వరదలతో పంటనష్టం జరిగిన చోట ఎకరాకు రూ.10 వేల చొప్పున చెల్లించామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. దీనిద్వారా రైతులు ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్‌లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నామని, హైదరాబాద్‌లో ఫ్యూచర్‌సిటీ, రీజినల్ రింగ్‌రోడ్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మూసీనది ప్రక్షాళన, ఇండస్ట్రియల్ హౌజింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినమైన డిసెంబరు 28న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఇక రైతులకు రైతుభరోసా కింద పెట్టుబడి సాయాన్ని వచ్చే సంక్రాంతి నుంచి అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ చేస్తున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల శ్వేతపత్రంపై అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే కేటీఆర్, హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# ఢిల్లీపై సంఘ్ గురి

(మొదటి పేజీ తరువాయి)

కార్డులు ఇవ్వడం వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై అసంతృప్తితో ఆర్ఎస్ఎస్ దూరంగా ఉండడంతో మహాయుతి ఘోరంగా దెబ్బతింది. దరిమిలా అత్యున్నత స్థాయిలో చర్చలు జరిగి.. తిరిగి ఉభయపక్షాలూ చేతులు కలిపాయి. దీంతో, మహాయుతి భారీ విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో ఈ సారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడానికి సంఘ్ ఎత్తుగడలు వేస్తోంది. 1993 తర్వాత బీజేపీ ఇక్కడ గెలవలేదు. 1998, 2003, 09 ఎన్నికల్లో కాంగ్రెస్ వరుసగా నెగ్గింది. 2013 ఎన్నికల్లో 32 సీట్లతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించినా.. హంగ్ ఏర్పడింది. కాంగ్రెస్ మద్దతుతో ఆప్ అధికారంలోకి వచ్చింది. అయితే తాను తెచ్చిన లోక్‌పాల్ బిల్లును ఇతర పార్టీలు సమర్థించకపోవడంతో కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తర్వాత కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. 2015 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 70 స్థానాలకు గాను 67 చోట్ల గెలిచింది. బీజేపీ మూడు సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెసకు ఒక్కటీ దక్కలేదు. 2020 ఎన్నికల్లో ఆప్ 62, బీజేపీ 8 చోట్ల విజయం సాధించాయి. వరుసగా ఆరు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీజేపీ.. ఈ సారి పాగా వేయాలని చూస్తోంది. ఆప్ అధినేత కేజ్రీవాల్‌పై న్యూఢిల్లీ నియోజకవర్గంలో మరోసారి షీలా దీక్షిత్ కుటుంబం బరిలోకి దిగుతోంది. మూడుసార్లు వరుసగా ఢిల్లీలో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపిన ఆమెపై ఇదే స్థానంలో 2013లో కేజ్రీవాల్ 26,500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆ విజయమే ఆయన్ను కీలక నేతను చేసింది. ఈసారి ఆమె కుమారుడు, మాజీ ఎంపీ సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ ఆయనపై పోటీకి దించుతోంది. 15 ఏళ్లపాటు షీలాదీక్షిత్ ఢిల్లీలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇంకా ప్రజలకు గుర్తున్నాయని.. కేజ్రీవాల్‌ను ఓడించే సత్తా సందీపకు ఉందని కాంగ్రెస్ వర్గాలు ధీమాగా చెబుతున్నాయి. బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు, మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ పేరు వినబడుతోంది.



## సామనగర్ లో ఘనంగా భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ వార్షికోత్సవం వేడుకలు

ఎల్బీనగర్,16 డిసెంబర్ : వనస్థలిపురం భాష్యం లిటిల్ చాంప్స్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలను సామ నగర్ భాష్యం బ్లూమ్స్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సైంటిస్ట్ ( ఎఫ్ డి ఆర్ డి ఓ) రమేష్ కుమార్, భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇంచార్జ్ అంకంరావు, ప్రధానోపాధ్యాయురాళ్లు సుజాత, హేమంత లక్ష్మి లు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, క్రమశిక్షణ గల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని సూచించారు. విద్యార్థులకు ఫోన్ పట్ల ఆసక్తి పెరగడంతో చదువు పట్ల ధ్యాస తగ్గించి తమ లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సెల్ ఫోన్ పట్ల ఆసక్తి తగ్గిస్తే తమలో ఉన్న సృజనాత్మకత పెరిగి ఉన్నత శిఖరాలను చేరుకుంటారని చెప్పారు. విద్యార్థుల ఎదుగుదల పట్ల ఉపాధ్యాయులతో పాటు వారి తల్లి దండ్రులు కూడా ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరింపజేశాయి. ఈ సందర్భంగా హాజరు శాతం అధికంగా ఉన్న విద్యార్థులను ప్రోత్సాహక బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా టిపిసిసి ప్రచార కమిటీ

### - చైర్మన్ మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్,16 డిసెంబర్: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మన్సు రాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల మధ్య జాల వెంకట్ రెడ్డి తో పాటు మన్సూర బాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ లు భారీ కేకును కట్ చేసి మధుయాష్ కి గౌడ్ అభిమానులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకుడు, ఎల్బీనగర్ ముద్దుబిడ్డ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొని కార్యకర్తలు, మధుయాష్కి గౌడ్ అభిమానుల మధ్య ఘనంగా పుట్టిన రోజు వేడుకలను జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేశారు. జాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులుబొంగు వెంకటేష్ గౌడ్, బుంగ రాజు, కడారి బాల కృష్ణ, శేఖర్ గౌడ్, కోలన్ సుధాకర్ గౌడ్, ఉబ్బు భరత కుమార్ యాదవ్, గట్టయ్య, కొంగరి నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా జగిత్యాల కరండ్ల ఆదిత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15

డిసెంబర్ 10వ తేదీనఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలు నిర్వహించారు. దీంట్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ఏబీవీపీ కళాశాల కమిటీ కార్యకర్తలు పాల్గొన్నరు. ఇందులో భాగంగా జగిత్యాల నగరానికి చెందిన కరండ్ల ఆదిత్యని హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీగా ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి నియమించారు. ఆదిత్య ప్రస్తుతం నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కలశాల లో 2వ సంవత్సరం చదువుతు న్నాడు, విద్యార్థి నాయకుడిగా ఆదిత్య ఎల్ బి నగర్ కేంద్రంగా అనేక ఉద్యమాలు నిర్వహించాడు.. ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న కరండ్ల ఆదిత్యకు హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ బాధ్యత రావటంతో సిటీ అధ్యక్ష కార్యదర్శి తో పాటుగా, జగిత్యాలకి చెందిన ఏబీవీపీ పూర్వ నాయకులు అన్నల్ దాస్ మురళి, మ్యాన మహేష్, బోనగిరి దేవయ్య, ముదుగంటి రవీందర్ రెడ్డి, ఏ సి ఎస్ రాజు, సంపూర్ణ చారి, కరండ్ల మధుకర్ మరియు కుటుంబ సభ్యులు అభినందించారు. తన నియమకాం పట్ల సహాయపడిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకి ఆదిత్య ధన్యవాదములు తెలిపారు.




## 4వ జాతీయ స్థాయి కుంగు-పు కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) హైదరాబాద్ షాపూర్ నగర్ , చరణ్ సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన, టైగర్స్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో హయత్ నగర్ కు చెందిన ,మాస్టర్ శివగౌడ్ తెలిపారు. 8మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవాసం చేసుకున్నారు. వనస్థలిపురం సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ నుండి 3విద్యార్థులలో అండర్ కటస్ 14వ కాటస్ విభాగంలో,గణేష్, విశ్వష్, సుచిత్, త్రిలోచన్ గోల్డ్ మెడల్ ప్రశస్త, ఎండిజీషన్ ఇద్దర్ సిల్వర్ మెడల్ మరో ఇద్దరు ఎండి రెహన్ సాయికృష్ణ బ్రౌన్జ్ మెడల్, సాధించారు, అలాగే అకాడమీ కార్యదర్శి మాస్టర్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన మంచి ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మరక్షణ శరీర దృఢత్వం గుండె ధైర్యం, మంచి మేధస్సు ఎవరైనా తమపై దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవచ్చని తెలిపారు. స్కూల్ యజమాన్యం కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ను అభినందించారు.

## ఎల్బీనగర్ లో ఘనంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

ఎల్బీనగర్ 16,డిసెంబర్టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలను ఎల్బీనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీ నగర్ కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయం లో జన్మదిన వేడుకలు కోలాహలంగా జరుపుకున్నాం. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి తరవాత బ్లడ్ డొనేషన్ చేశారు. అనంతరం హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. ?శాంతిని కేతన్ మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. నవోదయ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు మరియు పండ్ల పంపిణీ, జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంచిపెట్టారు. పెయింటింగ్ అసోసియేషన్ లో ఒక కార్మికుడికి ప్రమాదం సంభవించి నందున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్ గౌడ్, వనస్థలిపురం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు, మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , రత్నకుమారి, ఉమేష్ గౌడ్, పాటి



రాంబాబు గౌడ్, బొంగు వెంకటేష్, వినీష్ రెడ్డి , సుధీర్, శివ ప్రసాద్, విజయ్, రవి కుమార్, చౌదరి, సుధీర్ రెడ్డి, నరేందర్, అనిల్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బి.యన్.రెడ్డి డివిజన్ అభివృద్ధి కోసం కృషి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,16 డిసెంబర్ డివిజన్ పరిధిలోని కాలనీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాల్ ను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మా యొక్క కాలనీ అభివృద్ధికి వారు ఎంతో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఇట్టి కమ్యూనిటి హాల్ చుట్టూ నూతనంగా కంపాండ్ వాల్ మరియు సీ.సీ.బెడ్ నిర్మించాలని కోరారు. స్ట్రామ్ వాటర్ నీరు పోవడానికి ట్రంక్ లైన్ నిర్మించాలని కోరారు. త్రీ ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా కాలనీవాసులు ఆడిగిన సమస్యలు దశల వారీగా పరిష్కారం చేస్తానని తెలిపారు. గతంలో చిన్నపాటి వర్షానికి కాలనీలు మొత్తం వరదనీటితో మునగడం జరిగేదని, ప్రస్తుతం అట్టి సమస్యలు లేవని నూతన బాక్స్ మరియు డ్రైన్స్ నిర్మాణం చేపట్టి ముంపు సమస్యల నుంచి విముక్తి చేస్తానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి. ఎన్. రెడ్డి. నగర్ డివిజన్



భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, నాయకులు సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, మాధవరం నర్సింగ్ రావు, గంగం శివశంకర్, ముద్దగోని సతీష్ గౌడ్, జగమోహన్, పోగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, కుంచాల రాంబాబు, సంతోష్, అమర్థ్య , పంది కృష్ణా, శ్రీశైలం, జగన్మోహన్ రావు, నందిరాజు లక్ష్మీనారాయణ , హనుమంతరావు, శేఖర్, రవి , మరియు కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఉపాదక్షులు నర్సింహారెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, రాంబాబు, ప్రభాకర్ రావు, అరిఫ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలి.

### - కల్వకుర్తి ఎమ్మెల్యే.. కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:-నెల 20 21వ తేదీన సీఎం కప్ ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా తైక్వాండో టోర్నమెంట్ కం- సెలక్షన్ స్థానికంగా కల్వకుర్తి యందు నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్, ఉమ్మడి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ కల్వకుర్తి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఈ సిఎం కప్పును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారికి క్రీడలపరంగా,ఆర్థికంగా ప్రోత్సహిస్తామని తెలియజేశారు. మాస్టర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ జాయింట్ సెక్రెటరీ స్టేట్ తైక్వాండో సెక్రటరీ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులకు ఈనెల 31,1,2 న రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీతో పాటు, భవిష్యత్తులో మెరుగైన ప్రతిభను కనబరుచుటకు సీఎం కప్పు ద్వారా ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించడం జరిగింది.



## అమెరికాలో సదరన్ ఆర్కాన్స్ స్ యూనివర్సిటీలో సైన్స్ విభాగంలో మాస్టర్స్ పట్టా పొందిన-దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి

### అభినందించిన దోనూరి బ్రదర్స్ అండ్ సిస్టర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన, బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దోనూరి వీరారెడ్డి ద్వితీయ కుమారుడు దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి, అమెరికాలోని సదరన్ ఆర్కాన్స్ స్ యూనివర్సిటీలో సైన్స్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీ పట్టా పొందిన, దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డిని అమెరికాలో అభినందించిన, దోనూరి వీరారెడ్డి పెద్ద కుమారుడు దోనూరి ఆర్. కె దీన్ దయాల్ రెడ్డి, దోనూరి హిందూ రెడ్డి, దోనూరి ధనుష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి సైన్స్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందినందుకు ఆనందంగా ఉందని అన్నారు యూనివర్సిటీలో పట్టా తీసుకున్న సందర్భంలో తన దేశభక్తిని చాటుతూ, భారత్ మాతాకీ జై, జైశ్రీరామ్ అంటూ భారత్ మాత, ప్రధాని మోడీ చిత్రపటాన్ని యూనివర్సిటీలో ప్రదర్శించి దేశభక్తి నీ చాటుకున్నాడని తెలిపారు

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు ఏడు జవహర్ నవోదయ విద్యాలయాల కేటాయింపు పై హర్షం.

### - టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15

అత్యున్నతమైన ప్రమాణాలతో సెంట్రల్ సిలబస్ తో కూడిన ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను తెలంగాణ కు కేటాయిస్తు ప్రధాన మంత్రి అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఈ మధ్యనే ఆమోదించడంపై తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెడ్చల్ మల్కాజ్ గిరి, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలకు ఏడు జిల్లా లకు ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను కేటాయించడంతో 6 నుండి 12 తరగతి వరకు సుమారుగా నాలుగు వేల మంది విద్యార్థులకు హాస్టల్ వసతి తో కూడిన అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యలభించనున్నదని, దాదాపుగా 330 మందికి ఉపాధి కూడా లభించనున్నదని అన్నారు. ఈ సందర్భంగా సంఘ పక్షాన ప్రధాన మంత్రికి, కేంద్ర విద్యా శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ లు ఏర్పాటు చేయాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసము పాత పద్ధతి లో పాఠశాలల్లో యాజమాన్య కమిటీ లు ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త మోతె అంజయ్య రాష్ట్ర ముఖ్య మంత్రికి పంపిన వినతి పత్రం లో పేర్కొన్నారు. కొత్తగా మహిళ పోషకులు, మహిళా సంఘాల సభ్యుల తో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీ ల కంటే, గతంలో ఉన్న పాఠశాలల యాజమాన్య కమిటీ లు బాగుండేవని, అదే పద్ధతిని పునరుద్ధరించాలని ముఖ్య మంత్రినీ కోరారు.



## డబల్ బెడ్ రూమ్ కాలనీలో ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణ పరిధిలోని కొండభీమనపల్లి లో డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లకు మౌలిక వసతులను పార్టీ శ్రేణులు సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేసిన డబల్ బెడ్ రూమ్ కాలని వాసులు ఎమ్మెల్యే బాలు నాయక్ ని శాలువాతో సత్కరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదింటి కలను సాకారం చేసేందుకే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు మరియు వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి బృహత్తర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్,బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్లు పున్నబోయిన భూదేవి సైదులు,జయ ప్రకాష్,శ్రీనివాస్ యాదవ్, థౌఫిక్,రైస్,మురళీ, మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటయ్య,మంజుల మోతిలాల్ నాయక్, ఐ ఎన్ టి జి నాయకులు నిరంజన్, విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు ఏడిఈ సైదులు, ఏఈ రాజేష్, డీఈ విద్యాసాగర్, లింగా రెడ్డి,శంకర్,హుస్సేన్,మున్సిపల్ రాజు, కాంట్రాక్ట్ సంతోష్ నాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంబో,యువ నాయకులు అశోక్,బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### పాక పెద్ద జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన భారతీయం చైర్మన్ డా, రమేష్ సాగర్- మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పాక సంతోష్ యాదవ్ తండ్రి పాక పెద్ద జంగయ్య మృతి చెందడం జరిగింది, తన మిత్రుడు సంతోష్ యాదవ్ ను పరామర్శించి, అనంతరం పాక పెద్ద జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, భారతీయం చైర్మన్ డా, రమేష్ సాగర్, డా, మారగోని వెంకటేశం, డా, సుదర్శన్ రెడ్డి, అంతటి జంగయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మెంగా బాలకృష్ణ, పట్నం వెంకటేష్, పాక సత్యనారాయణ, కొండూరు భాస్కర్ గుప్తా, తదితర మిత్రులు మాట్లాడుతూ పాక పెద్ద జంగయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు, మిత్రుడు పాక సంతోష్ యాదవ్ను ఓదార్చి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు



### ఎర్ర కృష్ణ జాంభవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ జాంభవ్ జన్మదిన వేడుకలను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కేక్ కట్ చేసి, శాలువా తో సత్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజులల్లో ప్రజలకు మరింత చేరువై, సేవ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వాడిత్య దేవేందర్ నాయక్,చింతపల్లి మాజీ ఎంపీపీ పవన్ కుమార్, నేరడిగొమ్ము మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి మరియు నాయకులు అశోక్,, శేఖర్,అశోక్ చక్రవర్తి, శ్రీకాంత్, హరీ, రవి తదితరులు పాల్గొన్నారు.



### ట్రెక్కింగ్ శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సుకు మార్గం.-డా, రమేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) రాచకొండలో ట్రెక్కింగ్ మరియు వనభోజనాల కార్యక్రమాన్ని చేపట్టిన బాల్య స్నేహితులు, ఈ సందర్భంగా డా, రమేష్ సాగర్, డా, మారగోని వెంకటేశం డా, సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేటి వేగవంతమైన మరియు తరచుగా ఒత్తిడితో కూడిన ప్రపంచంలో ట్రక్కింగ్ శక్తివంతమైన, ఇరుగుడుగా ఉద్భవించింది, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును కలిగి ఉండడానికి శారీరక ఆరోగ్యానికి మించిన ప్రయోజనాల శ్రేణిని స్తుంది అని అన్నారు, ఉత్సాహం, స్థితిస్థాపకత మరియు పరిపూర్ణతతో కూడిన జీవితాన్ని కోరుకునే వారికి ఒక ముఖ్యమైన అభ్యాసం కావడానికి గల లోతైన కారణాలను అన్వేషించినప్పుడు ప్రతి ఒక్కరు ట్రాకింగ్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు పెద్దగోని వెంకటేష్, అంతటి జంగయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎం బాలకృష్ణ, పట్నం వెంకటేష్, పాక సత్యనారాయణ, కొండూరు భాస్కర్ గుప్తా, వేరే శేఖర్, చిలువేరు బాలరాజు, గూడూరు జ్ఞానేందర్, పోలోజు మధు, జాంగిర్, రేవనపల్లి యాదయ్య, రాపర్తి హరిశంకర్, పేరే రాజు, రాచకొండ లో ట్రెక్కింగ్ లో పాల్గొన్నారు




### నా దేశం నా ప్రధాని నాకు గర్వకారణం-దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి

#### అమెరికా యూనివర్సిటీలో మాస్టర్స్ పట్టా అందుకని భారత్ మాతాకీ జై అని నినాదాలు చేసిన-అర్జున్ రెడ్డి


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి ద్వితీయ కుమారుడు దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి, అమెరికాలోని సదరన్ ఆర్కాన్స స్ యూనివర్సిటీలో సైన్స్ విభాగంలో తను మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు, యూనివర్సిటీ పట్టా తీసుకొని, భారత్ మాతాకీ జై, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడంతో పాటు, నా దేశం,నా ప్రధాని నాకు గర్వకారణం అంటూ భారతమాత ,భారత ప్రధాని మోడీ ఉన్న చిత్రపటాన్ని యూనివర్సిటీలో ప్రదర్శించాడు దోనూరి లోహిత్ అర్జున్ రెడ్డి, తన నినాదాలతో యూనివర్సిటీ విద్యార్థులకు కూడా భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ నినాదాలతో యూనివర్సిటీ ప్రాంగణం మారుమోగింది ఈ వీడియోను సోషల్ మీడియాలో రావడంతో ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని, అని చాటి చెప్పిన దోనూరి వీరారెడ్డి ద్వితీయ కుమారుడిని ప్రశంసలతో ముంచెత్తారు,

# వైద్యానికి, విద్య కు హబ్ గా జగిత్యాల మారింది

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి, ధర్మాజీపేట గ్రామాలలో 20 లక్షల చొప్పున నిధులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు ముఖ్యం..సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు..గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాల పట్ల వైద్యులు, ఆశా వర్కర్లు, తల్లి దండ్రులు అవగాహన కల్పించాలి. జగిత్యాల లో మెడికల్ కాలేజి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రం లోనే మొదటి అనుమతి జగిత్యాల కు వచ్చింది. 14 కోట్ల తో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. రోడ్డు ప్రమాద బాధితులకు చాలా ఉపయోగం. బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం కృషి చేస్తా..పల్లె దవాఖానా తో పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం. ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా 21 పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయి. రాయికల్ కు 6 పల్లె దవాఖానా లు మంజూరు చేశాం..వైద్యానికి,విద్య కు హబ్ గా జగిత్యాల మారింది అన్నారు జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, గన్నె రాజీరెడ్డి , పడిగేల రవీందర్ రెడ్డి, పాదం లత రాజు, మాజీ ఎంపీటీసీ బీర్సావ్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ జోగినిపెల్లి తిరుపతి గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ ముకీద్, ప్రవీణ్ రావు, మల్లారెడ్డి, మదు, తూకారం, మాజీ సర్పంచ్ లు అనిపురం శ్రీనివాస్, సమల్ల వేణు, పాలకుర్తి రవి గౌడ్, గంగారం, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, నాయకులు ఆకుల మల్లేశం, అభిరామ్, సంజీవ్, తిరుపతి నాయక్, చిరంజీవి, డిఈ మిలీంద్, ఏఈ. ప్రసాధ్, డా.సతోష్, నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



### రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్ కృష్ణయ్యకు అభినందనలు తెలియజేసిన.

#### - నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్

నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...బీసీ ఉద్యమ నేత , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ను బిజెపి పార్టీ నుండి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హైదరాబాదులో ఒక వివాహ వేడుకలో ఆర్. కృష్ణయ్యను నల్గొండ జిల్లాకు చెందిన బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు..నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ..వెనుకబడిన వర్గాలకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని ఆ దిశలో భాగంగా ఆర్. కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించడం సంతోషం వ్యక్తం చేస్తూ , భారతీయ జనతా పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటారని ఆశిస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక, సంస్థలతోపాటు ఏ ఎన్నికలు జరిగిన భారతీయ జనతా పార్టీ కాషాయం జెండా ఎగరవేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,బండారు ప్రసాద్ , పోతేపాక సాంబయ్య, బొజ్జ నాగరాజు, పాలకూరి రవి గౌడ్ ,దాయం భూపాల్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు లో శ్రీ షిరిడి సాయి బాబా ఆలయానికి సందర్శించి,స్వామివారిని దర్శించుకుని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వారు “మిలియనీర్ ఆఫ్ ద ఇండియన్ అగ్రికల్చర్’ అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా లోకాసాని పద్మా రెడ్డి ని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజి ఎంపీపీలు భవాని పవన్ కుమార్,బిక్కు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య,యువ నాయకులు అశోక్ గౌడ్,బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### కీ,శే దోశెర్ల సత్యనారాయణ సాగర్ కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన - మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దోశేర్ల సత్యనారాయణ అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని, సగర సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ను కోరగా తక్షణమే స్పందించి అండగా నిలిచి ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సగర సంఘం నాయకులు, వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాసాల వెంకటేష్ సాగర్ , రాసాల విజయ్ సాగర్ ,పాశం కృష్ణ యాదవ్, తెలంగాణ బిక్షం, బాకారం కృష్ణయ్య, ఉప్పల శ్రీను, రసాల వెంకటేష్, చిలువేరు శంకర్, బాకారం నాగరాజు, తదితర సగర సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



### గ్రూప్ -2 పరీక్షలకు 4855 గైర్హాజర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ, డిసెంబర్ 15:- (వార్త మిర్రర్) టిజిపిఎస్సి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం గ్రూపు -2 పరీక్షలు మిర్యాలగూడలో ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగాయి. మిర్యాలగూడ పట్టణం, మండలంలో 28 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగగా మధ్యాహ్నం పేపర్ -2 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాల వద్ద సుమారు 160 మంది సీఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష హాలులోనికి పంపే ముందు అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్ తో తనిఖీలు చేసిన తర్వాత పరీక్ష హాలు లోకి అనుమతించారు. 28 పరీక్ష కేంద్రాలలో మొత్తం 7,941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్- 1 పరీక్షకు 3086 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 4,855 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పేపర్- 2 పరీక్షకు 3062 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 4,879 అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు, మొదటి పేపర్ కు హాజరైన వారిలో 24 మంది అభ్యర్థులు తగ్గారు. మిర్యాలగూడ లోని 28 కేంద్రాలలో 60 శాతం అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు గైర్హాజరయ్యారు. మిర్యాలగూడ పట్టణం, మండలంలో గ్రూప్- 2 పరీక్షలకు 28 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తనిఖీ చేశారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ వెంకటరమణ, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ రాజు, రూట్ ఆఫీసర్లు మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్, డి.ధర్మా నాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, శివకుమార్, జాయింట్ రూట్ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి.నాగార్జున, ఎస్ఐలు శోభన్ బాబు, వీరశేఖర్, సుధీర్ కుమార్, కె.నరేష్, వి.శేఖర్, పి.లోకేష్, ఉన్నారు. మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఉదయం 9:30 గంటల తర్వాత వచ్చిన ఏడుగురు అభ్యర్థులను లోనికీ రూట్ ఆఫీసర్ అయిన రూరల్ ఎస్ఐ పి. లోకేష్ అనుమతించక పోవడంతో నిరాశతో వెనుదిరిగారు.



### మిగిలిపోయిన విఆర్ఏలకు ఉద్యోగాలు కల్పించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15ఏమ్మెల్సీ కల్వకుంట కవితక్క బుధవారం రోజున రాయికల్ పర్యటనలో భాగంగా రాయికల్ మండల 61 సంవత్సరాల పైబడిన విఆర్ఏ వారసులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. జీవో న%శ% .81/85.. ప్రకారం రాష్ట్రంలో మిగిలి పోయిన 3,797 మందికి ఉద్యోగాలు కల్పించాలని.. త్వరలో శాసన మండలిలో జరగబోయే మండలి సమావేశంలో చర్చించి ఉద్యోగాలు వచ్చేటట్లు చొరవ తీసుకోవాలని కోరడమైనది... ఈ కార్యక్రమంలో మండల విఆర్ఏ జేఏసీ నాయకులు మహమ్మద్ నషిర్, పుట్ట నరేష్, ముక్కెర లక్ష్మి నరసయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




### డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రూప్-2 అభ్యర్థులకు హెల్ప్ లైన్ సెంటర్

మిర్యాలగూడ డిసెంబర్ 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం మండలంలోని సుమారు 28పరీక్ష కేంద్రాలలో గ్రూప్ -2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేసి, పరీక్ష కేంద్రాల అడ్రస్ లను తెలిపేందుకు మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.రవినాయక్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ వల్ల అభ్యర్థుల అనుమానాలు నివృత్తి చేయడంతో పాటు మిర్యాలగూడ పట్టణంలోని 28 పరీక్షా కేంద్రాల అడ్రస్ లను తెలిపారు. హెల్ప్ డెస్క్ ను అనేక మంది అభ్యర్థులు వినియోగించుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అరకొర ఉద్యోగాల నోటిఫికేషన్లతో సరిపెట్టుకోవడం తగదన్నారు. గత అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండర్ లో ఖాళీ పోస్టుల సంఖ్య తెలపకపోవడం వల్ల ఖాళీ పోస్టుల భర్తీ ఏ విధంగా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడ్తామని హెచ్చరించారు. హెల్ప్ లైన్ సెంటర్ నిర్వహణ పట్ల అభినందనలు తెలిపి పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ, ఐద్వా నాయకులు పాదూరు గోవర్దన, అరుణలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యం.డి వదూద్, పల్లా భిక్షం, జిల్లా నాయకులు రామలింగయ్య, పట్టణ నాయకులు జీలకర నాగరాజు, పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో దత్త జయంతి వేడుకలు

## సుగంధ ద్రవ్య జలాభిషేకం లక్ష్మి అష్టోత్తర విష్ణు సహస్రనామాలు

దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ఆత్రేయ మహాముని, మహా పతివ్రత అనసూయల సంతానమే దత్తాత్రేయడు అని దత్తాత్రేయడు బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుల అంశలతో జన్మించిన అవతారమూర్తి అని సాయి తత్వ ప్రచారకులు మైనంపాటి ప్రసాద్ అన్నారు. దేవరకొండ పట్టణంలో ఆదివారం నాడు స్థానిక ఢిల్లీ రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు శ్రీ షిరిడి సాయిబాబా సేవా ట్రస్ట్ దేవరకొండ వారు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలు దేవాలయంలో ఉదయం సుగంధ ద్రవ్య జలాభిషేకం లక్ష్మి అష్టోత్తర విష్ణు సహస్రనామాలు గీత సత్సంగ వారి భగవద్గీత పారాయణం దత్తాత్రేయ హెూమం ఘనంగా నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయ జయంతి మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాయి తత్వ ప్రచారకులు మైనంపాటి ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సత్యాన్వేషణలో భాగంగా దత్తాత్రేయుడు అతి చిన్న వయసులోనే తన ఇంటిని వదిలి వెళ్లి జీవితంలో చాలా భాగాన్ని ఉత్తర కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి నగరాల్లోని నర్మదా నది ప్రాంతాలలో తిరిగాడని.. అలా సంచరించే సమయంలో ఉత్తర కర్ణాటకలో గాణ్గాపూర్ లో దత్తాత్రేయుడికి జ్ఞానోదయం కలిగిందని అని ఆయన తెలిపారు. దత్త జయంతి రోజున దత్తాత్రేయుని నిష్టతో భక్తితో పూజిస్తే సకల దోషాలు తొలిగిపోయి సంతోషంగా ఉంటారని ఆ



దత్తాత్రేయుని కృప ప్రతి ఒక్కరి పై ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ మిలీనియర్ ఆఫ్ ద ఇండియన్ అగ్రికల్చర్ అవార్డుకు ఎంపికైన లోకసాని పద్మా రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు ట్రస్టు సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుదేవాలయ అధ్యక్షులు ఇల్లెందుల శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సుధాకర్ కోశాధికారి కర్నాటి జనార్ధన్ పానుగంటి మల్లయ్య దామోదర్ రెడ్డి జైపాల్ రెడ్డి అల్వాల్ రెడ్డి దొడ్డి వెంకటేశ్వర్లు కర్నాటి పురుషోత్తం నీల పాండురయ్య పున్న వెంకటేష్ నీల సంజీవ ఎల్ఐసి ఎస్బిఎం రాము చౌహన్ బెజవాడ నరేందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ క్లినిక్ లు, ఆస్పత్రులు

### - ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో ఆస్పత్రుల నిర్వహణ

### - పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న క్లినిక్, ఆస్పత్రులు



కల్వకుర్తి డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:-నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ క్లినిక్ లు, ఆస్పత్రులు నిర్వహిస్తున్నారనే సమాచార0 అధికారుల వద్ద ఉన్నాచూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల అధికారుల చిత్తశుద్ధి పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రాల్లోనూ రోగుల ప్రాణాలతో ఆడుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు,క్లినిక్ లు అనేకం ఉన్నాయి.చేతినిండా డబ్బుంటే చాలు.లాభసాటి వ్యాపారంగా ఓ ఆసుపత్రిని పెట్టేస్తున్నారు.వైద్యం గురించి తెలియక పోయినా ప్రజారోగ్యాన్ని కాపాడే వైద్యశాలలకు యజమానులుగా మారిపోతున్నారు.నిబంధనలకు నీళ్లొదిలి..కార్పొరేట్ వైద్యం పేరుతో ప్రైవేటు ఆసుపత్రులు రోగులకు చుక్కలు చూపిస్తున్నాయి.కాసులకు కక్కుర్తిపడి రోగుల ప్రాణాలను సైతం ఫణం గా పెడుతున్నాయి.రోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న యాజమాన్యాలు నిబంధనలేమీ పట్టించుకోకుండా స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రులకు అనుమతులు పొందే సమయంలో నిర్దేశించిన నిబంధనల ను యాజమాన్యాలు పాటించడం లేదు.వైద్యుల,సిబ్బంది అర్హత పత్రాలు పరికరాల ఏర్పాటు వివరాలను ఎప్పటికప్పుడు వైద్య ఆరోగ్య శాఖకు తెలియచేయాలే.అనుమతులు తీసుకున్న తర్వాత ఈ విషయాలను పట్టించుకుంటున్న ఆసుపత్రులు ఒక్కటి కూడా లేవనే చెప్పాలి.ఏ ఒక్క నివేదికా ఉండదు..బిఆసుపత్రుల నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్, రికార్డులు కన్పించవు వైద్య సిబ్బంది,ఔట్ పేషెంట్ల " వివరాలు ఉండవు. వైద్యులు,పారా మెడికల్,నర్సింగ్ సిబ్బంది అంశాలను వైద్యారోగ్యశాఖకు నివేదించాలి.కొత్తగా వైద్యుడు,ఇతర సిబ్బంది వచ్చారనే అంశాన్ని తప్పనిసరిగా తెలియజేయాలి.ఆయా వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తున్న ఆసుపత్రి ఒక్కటి కూడా లేదు. పట్టికలో స్పెషలిస్టులను చూపుతున్న ఆసుపత్రుల్లో సైతం సాధారణ వైద్యులే సేవలందిస్తున్నారు.వచ్చీరానీ వైద్యం తో కొందరు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్య సేవలు ఫీజుల పట్టికను రోగులకు అర్థమయ్యేలా ఆసుపత్రి,ల్యాబ్ పరిసరాల్లో ప్రదర్శించాలి.వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్, పారామెడికల్ సిబ్బంది పేర్లు, రిజిస్ట్రేషన్ నంబర్లు,అర్హతలను ప్రదర్శించాలి.జీవ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను పాటించాలి.శస్త్రచికిత్సల గదులు 120 నుంచి 200 చదరపు అడుగల వైశాల్యంలో ఉండాలి. నిబంధనల ప్రకారం వాటిలో అన్ని వసతులు కల్పించాలి. అవసరమైన పరికరాలు,అత్యవసర మందులు ఉండాలి. వ్యాధి నిర్ధారణ కేంద్రంలో వైద్యులు,కనీస అర్హత కలిగిన ల్యాబ్ టెక్నీషియన్ ఉండాలి. అరకొర తనిఖీ లతో సరిఅధికారులు "విధి"గా తనిఖీలు నిర్వహిస్తే ఆసుపత్రుల "డొల్లతనం"ఇట్టే బయటపడుతుంది.ఎవరో ఒకరు ఏదో ఒక ఆసుపత్రి పై "ఫిర్యాదు" చేసినపుడో లేదంటే ఉన్నతాధికారులు ఒత్తిడి చేసినపుడో "అరకొర తనిఖీలు నిర్వహిస్తూ చేతులు "దులుపుకొంటున్నారు.తరువాత అ0తామాములే.కావున ఇప్పటికైనా అధికారులు,పాలకులు చిత్తశుద్ధి తో అటు ప్రభుత్వ దవఖానాలలో మెరుగైన వైద్యం,సిబ్బంది ని అ0దిస్తూ.ప్రతి చిన్న ఆరోగ్య సమస్య కు వేల రూపాయాలు ద0డుకొ0టున్న ప్రైవేట్ ఆసుపత్రుల పై కొరడా ఝులిపి0చాల్సిన అవసరం "ఎ0తైనా".ఉంది.




## జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 15

డిసెంబర్ 16 నుండి 21 వరకు జరగనున్న జగిత్యాల జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు రామోజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు పురుషుల మహిళా విభాగంలో కబడ్డీ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు త్రిష సాహిత్య అలేఖ్య అక్షిత వాలీబాల్ పోటీలు ఎంపికైన విద్యార్థులు రమేష్, సాహిత్య అలేఖ్య, అథ్లెటిక్స్ లో ఎంపికైన విద్యార్థులు మానస, మౌనిక, అలేఖ్య, ఖో ఖో విభాగంలో వీరేంద్ర, సాహిత్య, అక్షిత ఎంపికైనట్టుగా ప్రధానోపాధ్యాయులు నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.



## భూ కబ్జా పాల్పడుతున్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకోండి.. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

వార్త మిర్రర్ శంషాబాద్భూ కబ్జాలకు పాల్పడుతున్న బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు బాధితులు అర్జీ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ ప్రజలు చెక్ చేసుకుని బాధితులు వివరాలు ప్రకారంబాధితులు తెలిపిన తమ పూర్వ ప్రకారం నుండి వచ్చిన భూమిని అక్రమంగా కొంతమంది వ్యక్తులు కాజేష్ ఎందుకు వ్యక్తం చేసినట్లు అందులో ముఖ్యంగా శంషాబాద్ కు చెందిన రియల్ వ్యాపారి పాల్పడినట్లు తెలిపారు. వ్యక్తిపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో చేసినట్లు సదరవ్యక్తిపై రెండు కేసులు నమోదు బాధితులు తెలిపారు. అక్రమంగా తమ పలాని స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తిని కార్చేసేందుకు వ్యక్తుల వ్యక్తుల తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు



## శ్రీ అయ్యప్ప స్వామి 26వ రోజు మహా అన్న ప్రసాద కార్యక్రమంలో. ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ డిసెంబర్ 15:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో 26వ రోజు ఆదివారం నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసి స్వాములకు సేవ చేశారు.అనంతరం స్వాములలో మాట్లాడి కార్యక్రమ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్వతహాగా ముందుకు వచ్చి సహకరిస్తున్న దాతలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్ ఇంటి వద్ద గోత్ర నామాలతో గోత్ర పూజ ఉంటుంది సోమవారం ఉదయం ఉదయం 6 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి స్వామి వారి కలషం ఊరేగింపుగా గుడిపాటి నవీన్ ఇంటికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొనాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ నూకల వేణుగోపాల్ రెడ్డి, పొడిలాశ్రీనివాస్, బి శ్రీనివాస్, జి.జానకిరారెడ్డి? డి.శేఖర్ రెడ్డి, గుడిపాటి నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ ఎం. వేంకటేశ్వర రావు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ గ్రూప్ 2 పరీక్ష రాసే అభ్యర్థులకు ఉచిత భోజనం అందించిన ట్రేడ్ యూనియన్



మిర్యాలగూడ డిసెంబర్ 15:-( వార్త మిర్రర్)ఫాతిమా ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు,నల్గొండ జిల్లా తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ పర్వేజ్ అధ్యక్షతన శ్రీనివాస్ నగర్ లోని గ్రూప్ టు పరీక్ష కేంద్రంలో ఆదివారం పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజన ఏర్పాటు సదుపాయం కల్పించారు. ముఖ్య అతిధి తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా మాట్లాడుతూ పరీక్ష కేంద్రం నుంచి తినడానికి వెళ్దామంటే మధ్యాహ్నం పరీక్షకు సమయం తక్కువగా ఉండటం, హెూటల్స్ పరీక్ష కేంద్రానికి దూరంగా ఉండటం ఒడు దుడుకులను ఎదుర్కొని పరీక్ష రాసేందుకు మరి ఆకలితో వస్తున్న నిరుద్యోగుల కొరకు ఆలోచించి పెద్ద మనసుతో కొంతమంది ఆటో డ్రైవర్లు, మెకానిక్ లు ఆదివారం శ్రీనివాస్ నగర్ గ్రూప్ టు పరీక్ష కేంద్రంలో రాయడానికి వచ్చిన నిరుద్యోగ యువతీ యువకులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయడం అందుకు ఫాతిమా ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ పూర్తి బాధ్యత వహిస్తూ తోటి కార్మికులతో ఇలాంటి మంచి పనులు చేయిస్తున్నందుకు కుటుంబ సభ్యులందరికీ భోజన వసతి ఏర్పాటు సహకరించిన వారందరికీ సర్వేశ్వరుడయిన అల్లా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, ఎల్లవేళలా తోడుండాలని ప్రార్థిస్తూ పాల్గొన్న, సహాయ సహకారాలు అందించిన సహధర్మచారిని వారి కుటుంబ సభ్యులకు రాజుకి గోపాలకృష్ణ వినోద్ వీటిపాలెం జావీద్ భాయ్ ఫ్రూట్ జహంగీర్, లాల్ మొహమ్మద్ హసేన్ ఆరిఫ్ ఆటో డ్రైవర్లు, మెకానికులకు సర్వేశ్వరుడు అల్లాహ్ ఎల్లవేళలా తోడుండాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.



## అత్యంత వైవిధ్యభరితమైన సంస్కృతులు,సంప్రదాయాలు

విశాఖపట్నం వార్త మిర్రర్ సంస్కృతి అనుసరిస్తూ భారతీయ శాస్త్రీయ,నృత్యాలకు ఆదరణ కల్పిస్తున్న స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని మాజీ శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్,ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ సంయుక్తంగా కొలకత్తాకు చెందిన జాతీయ కథక్ డాన్సర్ పాయల్ మల్లిక్ ను యంగ్ ఇండియన్ క్వీన్ అఫ్ కథక్ పురస్కార్ తో సత్కరించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాధవ్ హాజరయ్యారు. విశాఖపట్నం సీతమ్మధార ఏపీఎస్ఈబీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నృత్యానికి సరిహద్దులు లేవని, ప్రపంచంలో మరెక్కడా లేని అత్యంత వైవిధ్యభరితమైన సంస్కృతులు, సంప్రదాయాలు భారతదేశానికి సొంతమని వాఖ్యానించారు. ప్రత్యేక అతిధిగా హాజరైన ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,ఏపీ ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ భారతీయ కళలు, సంస్కృతులను పరిరక్షించాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని, పిల్లలను ఆ విధంగా తీర్చిదిద్దాలని కోరారు.అనేకమంది కళాకారులకు సహాయమందించానని,కళాకారులకు అన్నివిధాలా అండగా నిలుస్తానని అచ్యుతరావు హామీ ఇచ్చారు. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రీయ నృత్యం సంస్కృతిలో భాగమన్నారు. స్కూల్ అఫ్ థియేటర్ ఆర్ట్స్ అధినేత నాగరాజు పట్నాయక్ సారధ్యంలో ఎంతోమంది చిన్నారులు జాతీయ,అంతర్జాతీయ వేదికలపై నృత్యప్రదర్శనలు ఇచ్చారని ,కొంతమంది చిన్నారులు రాష్ట్రపతి పురస్కారానికి కూడా ఎంపికయ్యారని ప్రశంసించారు. సీనియర్ జర్నలిస్టు, ఇంటర్నేషనల్ కోరియోగ్రాఫర్ ఆర్ నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్నివిధాలా సహకరించిన పీవీఎన్ మాధవ్,డాక్టర్ కంచర్ల అచ్యుతరావు, గంట్ల శ్రీనుబాబు, ఏపీఎస్ఈ బీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీఎస్ఆర్ ప్రసాద రావు, బ్రహ్మకుమారీస్ రమా అక్కయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.




## బిజెపి నూతన బూత్ కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా నందగిరి వెంకటేష్ గౌడ్

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 15

చౌటుప్పల్ మండలంలోని గుండ్లబావి (రెడ్డిబావి) గ్రామంలో బీజేపీ బూత్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, చౌటుప్పల్ రూరల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ లు హాజరై మాట్లాడుతూ..... రాబోయే సంస్థాగత ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అనంతరం రెడ్డిబావి( గుండ్లబావి) నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా నందగిరి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిగా నూకల సాయికిరణ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నాతి సురేష్, బీజేవైఎం మండల కార్యదర్శి నందగిరి శ్రావణ్, అనుముల రాఘవేంద్ర,రాంప్రసాద్,మహేష్, వంశీ, నవీన్, వినయ్, సాయి తేజ, కార్తీక్, లింగస్వామి, నర్సిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 15

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జనవరి 27 న నిర్వహించబోయే " వెయ్యి గొంతులు - లక్ష డప్పులు " అనే దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికై తీసుకోవాల్సిన నిర్ణయాల మీద చర్చించడానికై కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఈ నెల18 ఉదయం 11 గంటలకు ఎమ్మార్పీఎస్,ఎంజీఎఫ్,ఎంఎస్పి సోషల్ మీడియా విభాగంతో పాటు అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర స్థాయి అత్యవసర కార్యవర్గ సమావేశం జరుగుతుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ" పాల్గొనడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అన్ని అనుబంధ సంఘాల జాతీయ , రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులంతా పాల్గొనవలసిందిగా కోరుతున్నాము..



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన.. తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 15

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో చౌటుప్పల్ మండలం నుండి యువజన కాంగ్రెస్ కమిటీలలో పలువురు ఎన్నిక ఐన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు క్యాంప్ ఆఫీస్ దగ్గర నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ సత్కరించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. వారితో పాటు నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు శేఖర్ గౌడ్, మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దొడ్డి శివ శంకర్, చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు చౌట లింగ స్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శి ఆవుల రాజు యాదవ్, కార్యదర్శి చింతల శివ ప్రసాద్ లు కూడా ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకంగా పనిచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం అధ్యక్షులు ఏర్రగోని లింగ స్వామి యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు భాతరాజు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు



## గొప్ప త్యాగమూర్తి.అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది

విశాఖపట్నం వార్త మిర్రర్ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., ఆదేశాలతో నగర పోలీస్ కమిషనరేట్ నందు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అడ్మిన్ ఎ.డి.సి.పి డా. వి బి రాజ్ కమల్ . ప్రముఖ సంఘసంస్కర్త,స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మత్యాగం చేసి తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శనంగా నిలిచిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు ప్రత్యేక రాష్ట్రము కొరకు 56 రోజులు నిరాటంకంగా దీక్ష చేసిన మహనీయుడు అమరజీవి గారు, ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి.అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది , భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయము.అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం , శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి, స్మరించుకోవడం జరిగినది.